పెన్ పవర్
తెలంగాణ రౌండప్
మంగళవారం | 2 డిసెంబర్ 2025 | పేజీలు 8




# మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సుల కేటాయింపు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

-2లో

# రామగుండం ఎయిర్ పోర్టుకు సహకరించాలె



హైదరాబాద్ పెన్ పవర్: రామగుండంలో ఎయిర్ పోర్టు అందరు సహకరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఇక్కడికి విమానాశ్రయం వస్తే పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలకు మేలు జరుగుతుందన్నా రు. రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కు అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పిన ఆయన.. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడిని కలిసిన ఎయిర్ పోర్ట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై మరోసారి అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూ. 50 లక్షలతో రీ ఫీజిబులిటి టెస్టు డబ్బులు కట్టామన్నారు. తన విజ్ఞప్తి మేరకు ఈ నెల 3, 4 తేదీల్లో అధ్యయన బృందం రామగుండంలో పర్యటిస్తుందని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
## హైదరాబాద్‌లో కోవాసాంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం




హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ యువతలో కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాలను పెంచేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేస్తున్నామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజినీర్లు, విద్యార్థులకు అధునాతన సాఫ్ట్‌వేర్ శిక్షణ అందించేందుకు ఇది తోడ్పడుతుందని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో కోవాసాంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోడింగ్, ఇతర ప్లాట్‌ఫారాల్లో పనిచేస్తున్న వారు ఏఐ నైపుణ్యాలను

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకండి

## పారిశ్రామికవేత్తలకు మంత్రి అజారుద్దీన్ పిలుపు

- హైదరాబాద్‌లో జరిగిన బీటీ గోల్ఫ్ 2025%-%26 ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా మంత్రి అజారుద్దీన్
- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- ఈ సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- సీఎం రేవంత్ రెడ్డి ట్రిలియన్ డాలర్ల లక్ష్యంలో ఇదో కీలక అడుగని వెల్లడి

-2 లో



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్‌లో నిర్వహించిన 'బీటీ గోల్ఫ్ హైదరాబాద్ 2025%-%26' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, పారిశ్రామికవేత్తలకు కీలక ఆహ్వానం పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికతలో భాగంగా, డిసెంబర్ 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పరిశ్రమల అధినేతలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ.. బీటీ గోల్ఫ్ ఈవెంట్ ప్రతిభ, స్నేహభావం, వ్యాపార

# 50 వేల కోట్ల స్కామ్ బయట పెట్టా.. అందుకే నన్ను టార్గెట్ చేస్తున్నారు

హైదరాబాద్ పెన్ పవర్: రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ. 50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. రూ. 10,800 కోట్లతో జెన్కో డీపీఆర్ ఇచ్చింది వాస్తవం కాదా.? అని ప్రశ్నించారు.

-2 లో



# మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో..! 129 ఫిర్యాదుల స్వీకరణ..

## ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యం వద్దు: అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..

- మిగతా 3లో...

## రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ

- మొదటి పేజీ తరువాయి

పెంచుకోక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. వారందరికీ ఏఐ యూనివర్సిటీ తగిన విధంగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.

**అమెరికా, చైనా, సింగపూర్ లక్షణాలన్నీ హైదరాబాద్‌లో**

టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ (అమెరికా), ఉత్పత్తి కేంద్రంగా చైనా, సుపరిపాలన ఉన్న దేశంగా సింగపూర్ గుర్తింపు పొందాయని.. ఈ మూడు లక్షణాలున్న నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 50కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ) హైదరాబాద్‌కు వచ్చాయని, మార్చి చివరికి వీటి సంఖ్య 100కు చేరుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకింగ్, ఐటీ కంపెనీలతో పాటు ఆతిథ్య రంగంలో ఉన్న సంస్థలూ జీసీసీల ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయన్నారు.

**2028 నాటికి 3 వేల మంది నిపుణులు**

ఏజెంటిక్ ఏఐకి ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ పెరుగుతోందని కోవాసాంట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సీవీ సుబ్రమణ్యం తెలిపారు. తమ సంస్థలో అంతర్జాతీయంగా 500 మందికి పైగా ఏఐ ఇంజినీర్లు పనిచేస్తున్నారని, వీరి సంఖ్య 2028కి 3,000కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్‌లోనే 2,500 మంది ఉంటారని తెలిపారు. ఇప్పటి వరకు రూ.180 కోట్ల పెట్టుబడులు పెట్టామని, విస్తరణకు అనుగుణంగా ఈ మొత్తం పెంచుతామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.150 కోట్ల ఆదాయాన్ని ఆర్జించామని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో పలు విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేస్తున్నామని, ప్రాంగణ ఎంపికలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకండి

- మొదటి పేజీ తరువాయి

సంబంధాలను పెంపొందించడానికి ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని అజారుద్దీన్ వివరించారు. ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## 50 వేల కోట్ల స్కామ్ బయట పెట్టా.. అందుకే నన్ను టార్గెట్ చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఎన్టీపీసీ వాళ్లు రూ. 4.12 పైసలకు యూనిట్ ఇస్తామంటే ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు .ఎన్టీపీసీ 2400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నించారు హరీశ్. రామగుండం కొత్త థర్మల్ ప్రాంట్ తో రోజూ ప్రజలపై రూ. 9 కోట్ల భారం పడుతుందని చెప్పారు హరీశ్ . 25 ఏండ్లకు కొత్త ప్లాంట్ తో ప్రజలపై రూ. 82 వేల కోట్ల భారం పడుతుందన్నారు. తక్కువ ధరకు వచ్చే విద్యుత్ ను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రూ.82 వేల కోట్ల భారం ప్రజలెందుకు భరించాలన్నారు హరీశ్. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే కరెంట్ లో ఈ దుస్థితి వచ్చిందన్నారు.

విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని హరీశ్?రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. “కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్? చేస్తున్నారు. కమీషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు. అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్?స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం” అని తెలిపారు.

# సింధూ నాగరికత కనుమరుగు కావడానికి కరువుకాటకాలే ప్రధాన కారణం..

**మిస్టరీని ఛేధించిన ఐఐటీ గాంధీనగర్‌కు చెందిన పరిశోధకులు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎంతో అద్భుతంగా విలసిల్లిన సింధూ నాగరికత కాలక్రమేణ కనుమరుగు కావడం అనేది దేశంలోని అతిపెద్ద మిస్టరీల్లో ఒకటని చెప్పవచ్చు. ఈ మిస్టరీని ఛేధించేందుకు వేల ఏళ్లుగా ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు జరుగుతున్నాయి. కానీ మిస్టరీ మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది. అయితే తాజాగా ఐఐటీ గాంధీనగర్ కు చెందిన పరిశోధకులు ఆ మిస్టరీని ఛేధించామని చెబుతున్నారు.సింధూ నాగరికత కనుమరుగు కావడానికి కరువుకాటకాలే ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. వరుస కరువులతో జనం బలవంతంగా సింధూ లోయను వదిలి హరప్పా, మొహెంజోదారో, రాఖిగర్హి, లోథాల్ పట్టణ ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. క్రమం తప్పకుండా జరిగిన ఈ వలసలతో చివరికి సింధూ లోయ నాగరికత కనుమరుగైపోయిందని నిర్ధారించారు. ఈ మేరకు వాళ్లు ఒక పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు.సింధూ లోయ నాగరికతనే సింధూ-సరస్వతి నాగరికత అని కూడా అంటారు. ఈ నాగరికత క్రీస్తుపూర్వ 5000 ఏళ్ల నుంచి 3500 ఏళ్ల మధ్య విలసిల్లింది. ప్రస్తుతం నైరుతి భారతదేశం, పాకిస్థాన్ దేశాలు ఉన్న ప్రాంతమే ఈ సింధూ నాగరికత ప్రాంతం. ఈ భూప్రపంచంలో పట్టణాలు ఉన్న తొలి నాగరికతగా ఇది గుర్తింపు పొందింది. సింధూ నాగరికత కాలం నాటి నగరాల్లో డ్రైనేజీ వ్యవస్థ, లోహకళ అబ్బురపరుస్తాయి. ఐదువేల ఏళ్ల క్రితం వారు లోహాలపై డ్యాన్సింగ్ గర్ల్ లాంటి అందమైన బొమ్మలను తీర్చిదిద్దడం ఆశ్చర్యం కలిగిస్తుంది.సింధూ నాగరికత కాలం నాటి నీటి నిర్వహణ వ్యవస్థలు, వ్యాపార వ్యవస్థలు అద్భుతం. అంతటి ఘనమైన సింధూ నాగరికత కనుమరుగు కావడం అనేది పురాతత్వ శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు ఒక ఫజిల్‌గా మిగిలిపోయింది. ఈ క్రమంలో ఐఐటీ గాంధీనగర్‌కు చెందిన విమల్ మిశ్రా నేతృత్వంలో జరిగిన పరిశోధన.. వరుస కరువుకాటకాలే సింధూ నాగరికత కనుమరుగుకు కారణమని తేల్చింది.సింధూ నాగరికత కాలంలో నాలుగు తీవ్రమైన కరువులు ఆ నాగరికతను దెబ్బతీశాయని పరిశోధకులు తెలిపారు. ఆ నాలుగింటిలో ప్రతి కరువు 85 ఏళ్లకు పైగా కొనసాగడం గమనార్హం. వాటిలో ఒక కరువు అత్యంత సుదీర్ఘకాలం కొనసాగింది. దాదాపు 164 ఏళ్లపాటు కొనసాగిన ఆ కరువు దెబ్బకు సింధూ లోయ నాగరికత 91 శాతం తుడిచిపెట్టుకుపోయింది.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”

**కార్యక్రమంలో “79” ఫిర్యాదులు.**



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపధ్యంలో ది.01.12.2025వ తేదిన పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్ , ఏ.డి.సి.పి. ఎం.రాజా రావు “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 79 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది.

అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 38, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 05, కొట్లాటకు సంబంధించినవి 01, వివిధ మోసాలకు సంబంధించినవి 16, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 05, దొంగతనాలకు సంబంధించి 03, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 11, మొత్తం 79 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి. ఎం.రాజా రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# నాగులకుంట తండా సర్పంచ్ ఏకగ్రీవం

**శాలువలతో సన్మానించి సత్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**హైదరాబాద్ పెన్ పవర్:**పెద్దమందడి మండలం లిగట్లఖానపురం నాగులకొంట తండ గ్రామపంచాయతీకి చెందిన కేతావత్ మన్నెమ్మ W/O రామ్ సింగ్ గారు సర్పంచ్ గా ఏకగ్రీవమయ్యారు.సర్పంచ్ గా గ్రామానికి చెందిన మన్నెమ్మ ఒకే ఒక్క నామినేషన్ వేశారు. గ్రామంలో 6 వార్డులు ఉండగా అన్ని వార్డులలోనూ ఒక్కొక్క నామినేషన్ నే దాఖలయింది దీంతో గ్రామంలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయిపోయింది.ఈ మేరకు గ్రామస్తులు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే ని కలిశారు. వారికి ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు.

# పోలీసు కిష్టయ్యకు.. ఘనంగా నివాళులు..

## గాజులరామారం చౌరస్తాలో పోలీస్ కిష్టయ్యకు వర్ధంతి వేడుకలు..



అమరుడు పోలీస్ కిష్టయ్యకు నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు..



ముదిరాజ్ సంఘం జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు ఆధ్వర్యంలో వేడుకలు..

- తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య..
- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు..
- తెలంగాణ ఉద్యమానికి పోలీస్ కిష్టయ్య ప్రాణత్యాగాన్ని స్మరించుకున్నారు..
- కిష్టయ్య జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 1:** తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కానిస్టేబుల్ పూటకోక్కుల కిష్టయ్య వర్ధంతి వేడుకలు సోమవారం గాజులరామారం చౌరస్తాలో స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముదిరాజ్ జర్నలిస్టు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు ముదిరాజ్, కార్యదర్శి బక్కని పాండురంగం, తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతులు రమేష్ ముదిరాజ్ కాసేపు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.. వారు మాట్లాడారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా, ప్రభుత్వ పోలీస్ ఉద్యోగంలో ఉండి కూడా ఉద్యమమే ఊపిరిగా తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని ప్రాణాలు అర్పించారు.. ఉద్యమానికి ప్రాణం పోసిన ఘనత పోలీస్ కిష్టయ్యకే దక్కుతుందన్నారు.. తన చావుతోనైనా ప్రత్యేక తెలంగాణ రావాలని ఆకాంక్షిస్తూ కుటుంబాన్ని, ఉద్యోగాన్ని లెక్కచేయకుండా చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు.. ఇలాంటి త్యాగధనుల జీవితాలను స్మరించుకునేలా పోలీస్ కిష్టయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో బండారి శ్రీధర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, కంచిగారి రాజు ముదిరాజ్, వెంకటస్వామి, సత్తయ్య, గాజులరామారం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు జీతయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో..! 129 ఫిర్యాదుల స్వీకరణ..

## ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యం వద్దు: అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..







**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 1:** మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 129 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు సీరియస్‌గా పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి చేపట్టిన చర్యలను ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు తెలిపారు. అలాగే సీఎంఓ ప్రజావాణికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీ ఎన్నికల్లో నోటా ఆప్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** నోటా.. ఇపుడు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుబులు పుట్టిస్తోంది. తమకు నచ్చని అభ్యర్థుల నుదుట చెమటలు పట్టించే సామాన్యుడి ఆయుధంగా 'నోటా' మారుతోంది. అనేక ఎన్నికల్లో ఉనికినీ చాటిన నోటా.. ఇప్పుడు అభ్యర్థులను మరింత కలవర పెడుతోంది. గతంతో పోల్చితే 'నోటా' పై ప్రజలకు అవగాహన బాగా పెరిగింది. సోషల్ మీడియా ద్వారా అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను ప్రస్తుతం నిరక్షరాస్యులు కూడా గుర్తు పడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బ్యాలెట్ కింది వరసలో కనిపించే నోటాకు కూడా ఓట్లు పడే అవకాశం ఉంది. పలు ఎన్నికల్లో నాలుగు, ఐదు స్థానాల్లో నోటాకు ఓట్లు నమోదయ్యాయి. దీంతో పంచాయితీ ఎన్నికల్లో నోటా కీలకంగా మారింది. పంచాయతీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్లు మాత్రమే ఉంటాయి. అభ్యర్థులకు ప్రతి ఓటు కీలకంగా మారుతుంది. అనేకసార్లు పోటా పోటీ ఓట్లు రావడం, టై అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అభ్యర్థులు సామ, దాన దండో పాయాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేసేందుకు అభ్యర్థులు వ్యూహరచన చేస్తున్నారు. రాజకీయ, ధన బలం కలిగిన అభ్యర్థులను కూడా ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కానీ ఈ నోటా రూపంలో ఉన్న కల్పిత అభ్యర్థి మాత్రం పంచాయతీ బరిలో నిలిచే అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గందరగోళమైన గుర్తులు వస్తే మాత్రం ఓట్లు తగ్గడంతో పాటు చెల్లని ఓట్లు, నోటాకు పడే ఓట్లు తమ గెలుపుకు ఆటంకంగా మారనుందని ఆందోళన చెందుతున్నారు. దీంతో నోటాకు లభించే ఓట్లతో అభ్యర్థుల తలరాతలు తలకిందులు అయ్యే అవకాశం ఉంది. దీంతో పంచాయతీ ఎన్నికల్లో నోటా గెలుపోటములపై ప్రభావం చూపనుంది. నోటా'తో మామూలుగా ఉండదు మరి.

# 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్స్క్రైబర్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోయింది. లక్షలాది మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. అక్టోబర్ నెలలో జియోకు కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్లు ట్రాయ్ వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే ఎయిర్టెల్ వైర్లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు.

ట్రాయ్ వివరాల ప్రకారం.. అంతకు ముందు నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి భారీ షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్టు ట్రాయ్ తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్స్క్రైబర్లు ఉన్నట్టు ట్రాయ్ తెలిపింది.

# గో రవాణాను అడ్డుకున్న బీజేపీ నేతలు


**హైదరాబాద్ పెన్ పవర్:** నర్సాపూర్ లో గోవులను డీసీఎంలో అక్రమంగా తరలిస్తుండగా బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. బీజేపీ నాయకులు, హిందూ సంఘాలు డీసీఎం డ్రైవర్ పై దాడి చేసారు. పోలీసులు అడ్డుకునే యత్నం చేసినా డ్రైవర్ ని పట్టుకుని చితకబాదారు. పట్టుకున్న గోవులను గోశాలకు తరలించాలని డిమాండ్ చేసారు..

# పూర్ణిమ స్కూల్ ఘటనపై.. రంగంలోకి అధికార యంత్రాంగం..

## స్పందించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్..

- **స్కూల్ యాజమాన్యం, ఆయమ్మపై కఠిన చర్యలకు ఆదేశాలు..**
- **జీడిమెట్ల పూర్ణిమ స్కూల్‌లో యాజమాన్య నిర్లక్ష్యం, కమిషన్ ఆగ్రహం..**
- **పిల్లల భద్రతలో ఘోర వైఫల్యం పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌పై విచారణకు ఆదేశం..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 1:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది. విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, సభ్యులు చందన, వెంటనే స్పందించి ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టారు.. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.. అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్‌ను సందర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి చిన్నారికి న్యాయం జరిగేలా కమిషన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.. మరోవైపు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌పై స్థానికులు సంచలన ఆరోపణలు చేయడంతో కమిషన్ సభ్యులు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు షాపింగ్ లోపాలు వెలుగులోకి వచ్చాయి.పాఠశాలలో సీసీ కెమెరాల వ్యవస్థ పూర్తిగా లేకపోవడం, చిన్న పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్‌రూమ్ సదుపాయాలు లేవని గుర్తించారు.. చిన్నారుల సంరక్షణకు తగిన సిబ్బందిని నియమించలేదని, ఆయమ్మల పర్యవేక్షణ సరిగా లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే భద్రతా ఏర్పాట్లు పూర్తిగా లేవని, కమిషన్ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..



**పూర్ణిమ పాఠశాలని సందర్శించిన అధికార యంత్రాంగం..**

**జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్‌తో కమిషన్ సభ్యులు చర్చ..**

స్థానిక జీడిమెట్ల ఇన్స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ)తో బాలల హక్కుల కమిషన్, సమావేశమై ఘటనకు సంబంధించిన వివరాలను కమిషన్ సభ్యులు చర్చించారు. ఘటనకు నేరుగా బాధ్యత వహించే ఆయమ్మపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా, పాఠశాల యాజమాన్యం చిన్నారుల భద్రత విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని పేర్కొంటూ, యాజమాన్యంపై కూడా కఠిన చర్యలు తప్పవని కమిషన్ సరిత స్పష్టం చేశారు.. ఈ సందర్భంగా గోగుల సరిత మాట్లాడుతూ, ప్రైవేట్ ప్రైమరీ పాఠశాలలు చిన్న పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారుతోందని. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని హెచ్చరించారు.. పిల్లల భద్రతే మా మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.. పూర్ణిమ స్కూల్ సందర్శనలో మేడ్చల్ జిల్లా డిఈఓ, బాలల సంరక్షణ కమిటీ (సిడబ్ల్యూసి) సభ్యులు, ఎంఈఓ, పోలీస్ అధికారులు పాల్గొని. స్కూల్ నిర్వాహణ, సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై సమగ్ర వివరాలు సేకరించారు.. కమిషన్ త్వరితగతిన స్పందించినందుకు స్థానికులు, తల్లిదండ్రులు అభినందించారు..భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

# సీఎం కు, మంత్రులకు ఎన్నికల కోడ్ వర్తించదా?

**జగిత్యాల, పెన్ పవర్:** రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్రంలోని మంత్రులకు ఎన్నికల కమిషన్ నియమావళి వర్తించాదని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో దావ వసంత - సురేష్ మాట్లాడుతూ నవంబర్ 26 సాయంత్రం కోడ్ అమలుపై ఎలక్షన్ కమిషన్ స్పష్టత ఇవ్వగా, రాష్ట్రం లో స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో జిల్లాల పర్యటన చేయడం ముమ్మాటికీ కోడ్ ఉల్లంఘన కిందనే వస్తుందన్నారు. రాజ్యాంగ బద్ధమైన కుర్చీలో కూర్చొని రాజ్యాంగ సంస్థలపై కనీసం విశ్వాసం, గౌరవం లేకపోవడం, వాటికి విలువ ఇవ్వకపోవడం సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులకు తగదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అర్బన్ ఏరియాల్లో అభివృద్ధి పనుల నెపంతో గ్రామాల నుండి జనాలను పోగేసి మీటింగ్ లు పెట్టి, ప్రభుత్వం తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించాలనే ప్లాన్ వేశారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పనితీరును అపహాస్యం చేసేలా, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలనే భావనతో కార్యక్రమం రూపొందించుకోవడం సరికాదన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి తక్షణమే పర్యటన నిలిపి వేసేలా కమిషన్ ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్ నాయకత్వంలో, జగిత్యాల బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఎం స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లాంఘించడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## గుర్రం పై వచ్చి నామినేషన్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆందోల్ (మం) తాద్మన్నూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గుర్రంపై వచ్చి నామినేషన్ వేసిరు. వీరారెడ్డి తన నామినేషన్ కోసం రెండు గుర్రాలను 20 వేల రూపాయలకి కిరాయి తీసుకున్నాడు. తాద్మన్నూర్ నుంచి గుర్రంపై 5 కి.మీ దూరంలోని ఆక్సాన్ పల్లి కి ర్యాలీగా వచ్చి నామినేషన్ వేసాడు. స్థానికులు గుర్రాన్ని, అభ్యర్థిని ఆసక్తిగా గమనించారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం దాస్యంకు నాయిని సవాల్




**వరంగల్: పెన్ పవర్:**పదేళ్లలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఏం అభివృద్ధి చేశారో చర్చకు రావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ చేశారు. 60వ డివిజన్ లో 1.60, లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వడ్డేపల్లి లోని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఇంటి చుట్టూ కూడా తానే అభివృద్ధి పనులు చేశానన్నారు.బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులను.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసిందన్నారు, వినయ్ భాస్కర్ గురించి మాట్లాడటం తన స్థాయి కాదని... చెడ్డి గ్యాంగ్ లాగా... తిరుగుతూ పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు..

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక సంస్థలను గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వీర్యం చేసి... ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నిర్వీర్యమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. పురపాలిక వ్యవస్థ ఉనికికే ప్రమాదకారిగా మారిన... 2019లో పురపాలక నూతన చట్టాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి స్థానిక సంస్థలను కాపాడాలని ఆయన కోరారు. హైద్రాబాద్ హైదర్ గూడలోని మున్సిపల్ చాంబర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ప్రాతినిధ్యం నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి... సమగ్రమైన పురపాలిక చట్టాన్ని రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పురపాలక చట్టం తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. పురపాలక పాలకవర్గాన్ని ఈ చట్టం వల్ల ఏ అధికారాలు ఉన్నాయో... ఒక్క సారి అధ్యయనం చేయాలని కోరారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల పటిష్టతత కోసం 73,74వ రాజ్యాంగ సవరణ చేసి... పట్టణాలు, పల్లెల అభివృద్ధికి ఊతమిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మారి నిర్వీర్యమ య్యాయన్నారు. ఈ చట్టాలతో స్థానిక సంస్థలపై అధికారాలు, అజమాయిషీలను జిల్లా కలెక్టర్లకు అప్పగించడంతో... వారు సామంత రాజులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలౌతున్న విధంగా తెలంగాణలో చట్టాలను పున సమీక్షించాలని కోరారు.

# సీఎం కాన్వాయిను తనిఖీ చేసిన అధికారులు



**ఖమ్మం: పెన్ పవర్:**ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయికన్ గూడెం టోల్ ప్లాజా వద్ద సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ ను ఎన్నికల అధికారులు తనీఖీ చేసారు. హైద్రాబాద్ నుండి ఖమ్మం జిల్లాకు వస్తున్న ఆరు వాహనాలను తనీఖీ చేసిన అనంతరం పంపించారు. బుధవారం కొత్తగూడెంలో జరిగే ప్రజాపాలన సంబరాలలో సీఎం పాల్గొంటారు. ముందుగా కాన్వాయ్ బయలుదేరగా.. సీఎం హెలికాప్టర్ లో వచ్చి హాజరుకానున్నారు. పంచాయితీ ఎన్నికల వేళ అధికారులు వాహన తనిఖీలను కట్టుదిట్టం చేసారు.

# ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి




**కోరుట్ల, పెన్ పవర్:**ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం పద్మశాలి భవనం లో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 22 మంది మోతె బిందు సమస్యతో బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఒక్కొక్కరికి రూ.20వేల విలువ సర్జరీల ఉచితంగా చేయించి శస్త్ర చికిత్స అనంతరం వీరిని 3న ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్‌రెడ్డి, కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గుంటుక చంద్రప్రకాశ్, గుంటుక సురేష్ బాబు, అజయేంధర్ రావు, ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, మంచాల జగన్, స్వరాజ్, గుణాకర్ రెడ్డి, మండలోజు రవీంధర్, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, భూంరెడ్డి పాల్గొన్నారు.
ప్రజా సేవే లయన్స్ లక్ష్యంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణకు పునరంకితమై పని చేస్తామని లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు.

# గతములో ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి

**హైదరాబాద్ పెన్ పవర్:**పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామము నుండి ఎనుముల చైతన్య భారతి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ నుండి 50మంది లిగౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.యస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు.
ఈ సందర్భంగా చైతన్య భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాకు ఎటువంటి అభివృద్ధికాని,వ్యక్తిగత పనులు కూడా జరగలేదని అందుకే బి.ఆర్.ఎస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం అని నమ్మి పార్టీలో చేరుతున్నాం అని చైతన్య భారతి అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతములో పాతపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేశామని నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చినందుకు మీకు అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.
ఐకమత్యంతో గ్రామ సర్పంచిగా చైతన్య భారతి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమములో
జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నందిమల్ల.అశోక్,ఆవుల.రమేష్,చిట్యాల .రాము గ్రామ నాయకులు వెంకటయ్య,గోవిందు,ఎం.నాగేష్,కరుణాకర్,శ్రీనివాసులు,ఆశన్న,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ.

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల ప్రకారం మరియు నంద్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఆదేశాల ప్రకారము ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వివిధ కమ్యూనిటీ ల సహకారంతో హెచ్ఐవి ఎయిడ్స్ పై ర్యాలీ మానవహారం ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రుద్రవరం వైద్య అధికారి ర్యాలీ నీ ప్రారంభించారు. అనంతరం హెచ్ ఐ వి ఎయిడ్స్ పై ముఖ్యంగా యువత ను దృష్టి లో ఉంచుకుని అవగాహన చేపడుతున్నామని అన్నారు. ఆటో సర్కిల్ లో మానవహారం , ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది.
ఈ కార్యక్రమం లో హెచ్ ఐ వి ఏ విదంగా వస్తుంది,పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ ఐ వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విషయాలపై వివరించారు. 2017 %ఎ×ఎ ఖచ్ ,ఎ×ఎ% సమాచార నెంబర్ %శీశీశ్రీ టతీవవ% 1097 పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, రుద్రవరం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**కరీంనగర్ పెన్ పవర్:**తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్, కొత్తపల్లిలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.
ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నుస్తులాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను, కొత్తపల్లి గ్రామపంచాయతీలో కొత్తపల్లి, రేణిగుంట పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. నామినేషన్ పత్రాలను, రిజిస్టర్లను పరిశీలించారు.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు హెల్ప్ డెస్క్ లో అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో అభ్యర్థులకు వివరించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ఎయిడ్స్ కు చికిత్స కంటే .. నివారణే మేలు....

**జగిత్యాల, పెన్ పవర్:** ఎయిడ్స్ కు చికిత్స కంటే .. నివారణే మేలు అని యువత ఎట్టి పరిస్థితుల్లోని ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ సూచించారు. సోమవారం రోజున ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి చికిత్స కంటే నివారణే మేలని తెలిపారు. దేశంలో 140 కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి దేశ వ్యాప్తంగా ఈ రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీంట్లో భాగంగానే జిల్లాలో ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరికీ ముఖ్యంగా యువత ఎట్టి పరిస్థితుల్లో ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ కుటుంబాన్ని కాపాడాలని సూచించారు. సమాజాన్ని, ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని, అదే విధంగా మీ వ్యక్తిగత ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు.

అనంతరం మెడికల్ కాలేజీలో నీ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.

జిల్లా ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వాటి యొక్క లక్షణాల గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. మన జిల్లాలో దాదాపు 2573 మంది వరకు వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం లో 83 మంది ఎయిడ్స్ బారిన పడ్డారని అందులో 6 గురు గర్భవతులకు డెలివరీ చేశామని తెలిపారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ మరియు ఎస్సే రైటింగ్ లలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. పలువురు వక్తలు ఎయిడ్స్ వ్యాధి గురించి విపులంగా చర్చించారు. మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి కూడా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్,ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, వైద్య సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన విజయవంతానికి కృషి చేసిన అధికారులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

**ఆత్మకూరు పెన్ పవర్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆత్మకూరు శంకుస్థాపనల పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పూర్తి శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది. వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రత్యక్ష పర్యవేక్షణలో సమగ్ర బందోబస్తు ఏర్పాట్లు చేసి, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేశారని ఎస్పీ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి, కానిస్టేబుల్ స్థాయి వరకు అందరూ చూపిన కర్తవ్యనిబద్ధత ప్రశంసనీయమైనది. విభాగాల మధ్య అద్భుత సమన్వయం, సమయపాలన, శ్రద్ధతో వ్యవహరించడం వలన పర్యటన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా



విజయవంతంగా ముగిసింది. తమ విధుల్లో అంకితభావంతో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేకంగా హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ

## పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీసుకోవడంపై ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:**

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీ సుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని వడ్ల శ్రీకాంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ జీవో చట్టవిరుద్ధమని దీనిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ న్యాయమూర్తి సూరేపల్లి నంద ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో చెప్పాలని ప్రశ్నించింది. దీనిపై డిసెంబర్ 10వ తేదీలోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు :జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** ,శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు)జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు,సమావేశాలు నిర్వహించరాదని,నిబంధనలకు విరుద్ధంగా డి.జే వినియోగించరాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యని కలిసిన బీఆర్ఎస్ నేతలు

**సంగారెడ్డి పెన్ పవర్:**జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను బీఆర్ఎస్ నేతలు కలిసారు. సిగాచి పరిశ్రమ మృతుల కుటుంబాలకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఘటన జరిగి 4 నెలలవుతున్న ఇప్పటివరకు 54 మంది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలే ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు అన్నారు. మిగతా 75 లక్షల రూపాయల పరిహారం కోసం బాధిత కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు.

## మేడారం పైన జూబ్లీ హిల్స్ నివాసం లో

# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండా సురేఖ,అడ్లూరి లక్ష్మణ్,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,సీఎం ఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు,ఉన్నతాధికారులు హాజరయ్యారు. మేడారం లో నిర్మాణ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..

సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గద్దెల దగ్గర లో ఉన్న చెట్లను తొలగించవద్దు. నాణ్యత లో ఏమాత్రం రాజీ పడొద్దు . నిర్మాణంలో చిన్న విమర్శలు తావు ఇవ్వొద్దు. గద్దెల సమీపం లో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలి. గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలి. గుడి చుట్టు పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు.

# అత్తాపూర్ లో కూల్చివేతలు

**రంగారెడ్డి పెన్ పవర్:**అత్తాపూర్ అంబీయన్స్ ఫోర్ట్ లో అనుమతులు లేని నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులుకొరడా జులిపించారు. అదనపుఅంతస్తులు,సెట్ బ్యాక్ పటించకుండ అనుమతులులేని నిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు.. సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండానిర్మాణాలు చేపడితే కఠినంగావ్యవహరించి,అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని రాజేంద్రనగర్ డిప్యూటీకమిషనర్ సురేందర్ రెడ్డి హెచ్చరించారు

## బంజారాహిల్స్ లో చీరల షాప్ నిర్వాకం

**హైదరాబాద్ పెన్ పవర్:**బంజారాహిల్స్ లోని ఫ్రాంటియర్ రాస్ షాపులో మహిళలకు చేదు అనుభవం ఎదురయింది. ఇద్దరు మహిళలు అక్కడికి శారీ కొనేందుకు వెళ్ళారు. అక్కడి సిబ్బంది మహిళలలో అసభ్యంగా ప్రవర్తించారుఏ. స్వామి అనే సేల్స్ మ్యాన్ చీరను మహిళ పై వుంచే క్రమంలో అదేపనిగా మహిళలు బాడీ పార్స్ తాకాడు. రెండు రోజుల్లో ఇద్దరు మహిళల పై అదే రీతిలో స్వామి ప్రవర్తించినట్లు సమాచారం. ఇద్దరు మహిళలు స్టాఫ్ మేనేజర్ కు ఫిర్యాదు చేసారు. సదరు దృశ్యాలు సీసీ కెమెరాల్లోనూ రికార్డ్ అచయ్యాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసుల వచ్చే లోపు సిబ్బంది ఫుటేజ్ డిలీట్ చేశారని మహిళల ఆరోపణ.

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌బీ దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు, మూడు రోజులపాటు హైటెక్స్ లో ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇ ఎగ్జిబిషన్ విజయవంతంగా నిర్వహించమని అన్నారు వివిధ దేశాల నుండి యాభై వేల పైగా సందర్శకులు వచ్చారు అని అన్నారుపౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పౌల్ట్రీ రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్యంగా యువత పౌల్ట్రీ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేశించడం ద్వారా దేశ పౌల్ట్రీ రంగ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అన్నారుయువత పౌల్ట్రీ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేధించడం దేశ పౌల్ట్రీ రంగ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు

## సభలో కూర్చున్నవాళ్లు కరుస్తారని, శునకాలు కాదు: ఎంపీ రేణుకా చౌదరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరీ ఇవాళ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌కు వచ్చే క్రమంలో ఓ వీధి కుక్కను తనవెంట తీసుకొచ్చారు. తన కారులో ఆ వీధు శునకాన్ని తెచ్చారు. అయితే కాంగ్రెస్ ఎంపీ డ్రామా ఆడుతున్నట్లు అధికార ఎంపీలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎంపీ రేణుకా చౌదరీ స్పందించారు. సభలో కూర్చున్నవాళ్లు కరుస్తారని, శునకాలు కాదు అని ఆమె అన్నారు. ఓ వీధి కుక్కనువెటర్నరీ క్లినిక్‌కు తీసుకెళ్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వానికి జంతువులు అంటే ఇష్టం లేదని, వీధి కుక్కలను రక్షించే చట్టాలు లేవని ఆమె అన్నారు.జంతువులకు స్వరం ఉండదని, ఆ శునకం తన కారులో ఉందని, వాళ్లకు దీనితో సమస్య ఏంటని అన్నారు. అదో చిన్న జంతువు అని, అదేమైనా కరుస్తుందా, పార్లమెంట్ లోపల కూర్చునేవాళ్లు కరుస్తారని, కానీ కుక్కలు కాదన్నారు. కారులో ఉన్న శునకం గురించి ప్రశ్న వేయగా ఆమె స్పందిస్తూ.. ఏ చట్టం ప్రకారం కుక్కలను రక్షించవద్దు అని నిలదీశారు.ఎంపీ రేణుకా చౌదరి ఓ డాగ్ లవర్. ఆమె ఇంట్లో చాలా పెంపుడు జంతువులు ఉన్నాయి. పార్లమెంట్‌లో తనను విడిచిపెట్టిన తర్వాత ఆ శునకాన్ని వెటర్నరీ క్లినిక్‌కు తన డ్రైవర్ తీసుకెళ్లనున్నట్లు ఎంపీ రేణుక తెలిపారు. రేణుక వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. కాంగ్రెస్ ఎంపీ తమాషా చేస్తున్నట్లు బీజేపీ ఎంపీ జగదంబికా పాల్ ఆరోపించారు.పార్లమెంట్‌కు శునకాన్ని తీసుకొచ్చి ఆమె ప్రోటోకాల్‌ను ఉల్లంఘించినట్లు ఆరోపించారు. ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ఎవర్నీ పార్లమెంట్ లోపలికి తీసుకురావద్దు అని అన్నారు.

# నామినేషన్‌తో పాటు కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించవచ్చు

**నల్లగొండ, డిసెంబర్ 01 పెన్ పవర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాల సమర్పణ సమయంలో ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు, కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించినా అంగీకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. అలాంటి వారు నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించే విధంగా తెలియజేయాలన్నారు. రెండవ విడత నామినేషన్లలో భాగంగా సోమవారం ఆమె పెద్దవూర గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారిని మాత్రమే నామినేషన్ వేసేందుకు అనుమతించాలని, 5 తర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్ వేసేందుకు అనుమతించవద్దని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు, నామినేషన్ పత్రంలో అన్ని ఖాళీలు సంపూర్ణంగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. హెల్ప్ డెస్క్ లో ఉన్న వారు, ఆర్వో వీటన్నిటిని తెలియజేసేలా ఉండాలని సూచించారు. నామినేషన్ల వివరాలను జాప్యం లేకుండా పంపించాలని, టీ పోల్ లో అప్‌లోడ్ చేయడం, జిల్లా కేంద్రానికి పంపించడంలో జాప్యం చేయవద్దు అన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎంపీడీఓ ఉమాదేవి, తాసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ రాము, ఆర్ఐలు శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

# భూతశుద్ధి పద్ధతిలో సమంత, రాజ్ ల పెళ్లి



**హైదరాబాద్ పెన్ పవర్:** డిసెంబర్ 1న కథానాయిక సమంత రూత్ ప్రభు, దర్శకుడు రాజ్ నిడిమోరు పెళ్లి చేసుకున్నారు. ఈ జంట కోయంబత్తూరులోని ఇషా యోగ ఆధ్యాత్మిక కేంద్రంలో వివాహ బంధంతో ఒక్కటి అయ్యారు. 'భూత శుద్ధి వివాహం' చేసుకున్నారు. ఇంతకు ముందు హిందీ బుల్లితెర జంట వరుణ్ జైన్ – గియో మానిక్ జంట సైతం 'భూత శుద్ధి వివాహం' చేసుకుందితమిళనాడులోని కోయంబత్తూరు నగరంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇషా ఫౌండేషన్ ను సద్గురు స్థాపించారు. మన భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలలో అదొకటి. ఎక్కువ శాతం మంది యోగ నేర్చుకునేందుకు, మానసిక ప్రశాంతతకు అక్కడికి వెళతారు.ఇషా యోగ ఆధ్యాత్మిక కేంద్రంలో లింగ భైరవి ఆలయం ఉంది. భైరవి మాతను సద్గురు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఆ ఆలయం 'భూత శుద్ధి వివాహాల'కు ప్రసిద్ధి. ఈ రోజు సమంత వివాహం సైతం ఆ ఆలయంలో జరిగిందిమంత పెళ్లి తర్వాత 'భూత శుద్ధి వివాహం అంటే ఏమిటి?' అని ప్రజల్లో చర్చ మొదలైంది. ఇదొక పురాతన వివాహ ఆచారం. యోగ సంప్రదాయం నుంచి వచ్చింది. సద్గురు స్థాపించిన ఇషా ఫౌండేషన్ ఈ వివాహాలను నిర్వహిస్తోంది.నింగి, నేల, నీరు, నిప్పు, వాయువు... పంచభూతాలు తెలుసు కదా! పంచ భూతాల శుద్ధీకరణ ద్వారా ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంతో ఒక్కటి కావడమే 'భూత శుద్ధి వివాహం'. ఈ క్రతువులో వధూవరుల దేహాల్లోని పంచ భూతాలను శుద్ధి చేస్తారు. స్త్రీ పురుషుల మధ్య మానసికంగా, భౌతికంగా లోతైన బంధాన్ని ఏర్పరచడమే దీని లక్ష్యం. తైన బంధం: ఇద్దరు వ్యక్తుల మధ్య లోతైన మరియు భౌతిక బంధాన్ని సాధించడం దీని ముఖ్య ఉద్దేశం. ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు అతీతంగా... ప్రాణ – మరణ భయాలకు, ఆందోళనలకు దూరంగా... భావోద్వేగ ఆలోచనలకు తావు లేకుండా... లింగ భైరవి అనుగ్రహంతో నిర్వహించే వివాహ క్రతువు 'భూత శుద్ధి వివాహం'. కోయంబత్తూరులోని ఇషా ఫౌండేషన్ లేదా ఎంపిక చేసిన కొన్ని ప్రదేశాల్లో ఈ వివాహ క్రతువు నిర్వహిస్తారు. సమంత వంటి సెలబ్రిటీలతో పాటు పలువురు సామాన్యులు సైతం ఈ పద్ధతిలో వివాహాలు చేసుకుంటున్నారు.

# పెన్షన్ల పంపిణీ పూర్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** పెన్షనర్లకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక భద్రత పథకాల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల మంజూరుకు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన వారికి కొత్తగా పెన్షన్లు ఆమోదించబడినట్లు అధికారిక సమాచారం. కొత్తగా ఎంపిక చేసిన 8,190 మందికి పెన్షన్ నగదు లబ్ధి చేకూరుతుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి కొత్తగా మంజూరైన ఈ పెన్షన్లు లబ్ధిదారులకు అందనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఏలూరు జిల్లాలోని గోపాలపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం డిసెంబర్ నెల పెన్షన్ల పంపిణీ కోసం ప్రభుత్వం మొత్తం ?2,738.71 కోట్లు విడుదల చేసింది. గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రభుత్వం అధిక ప్రాధాన్యంతో నిధులను విడుదల చేస్తూ, అర్హులెవరూ పెన్షన్‌కు దూరం కాకుండా చర్యలు తీసుకుంటోంది. పెన్షన్ల పంపిణీ విషయంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించే పాత విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వం సూచించింది. ఈ ప్రక్రియలో లబ్ధిదారుల వివరాలు రియల్-టైమ్‌లో సేకరించడం, అనర్హుల జాబితా గుర్తించడం, కొత్త దరఖాస్తులను పరిశీలించడం మరియు బోగస్ దివ్యాంగ సర్టిఫికెట్లపై కఠిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించింది.

# రేవంత్ ఫుట్ బాల్ ప్రాక్టీస్

**హైదరాబాద్, డిసెంబర్ 1, పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్‌లో సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. డిసెంబర్ 13న ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే 'గోట్ కప్' ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సీఎం తన జట్టుతో కలిసి మెస్సీ టీమ్‌తో పోటీపడనున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫుట్ బాల్ అంటే చాలా ఇష్టం. గతంలో కూడా..ఆయన హెచ్ సీయూ స్టూడెంట్స్ తో కలిసి ఫుట్ బాల్ ఆడిన సందర్భాలు ఉన్నాయి. వివిధ మైదానాల్లో ఆటవిడుపుగా ఫుట్ బాల్ ఆడారు. ఇప్పుడు ఏకంగా మెస్సీతో కలిసి ఆడే అవకాశం రావడంతో మరింత చురుగ్గా ప్రాక్టీస్ చేస్తున్నారు. 'గోట్ ఇండియా టూర్' భాగంగా ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. మెస్సీ టీంతో తలపడే జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ కెప్టెన్సీ వహించే అవకాశం ఉంది. ప్రభుత్వ స్కూల్స్‌కు చెందిన ఫుట్ బాల్ ప్లేయర్లు రేవంత్ టీంలో ఆడనున్నారు. ఆర్ఆర్ 9 జెర్సీతో సీఎం




బరిలోకి దిగనున్నారు. ఎంతో బిజీ ఉన్నప్పటికీ ఈ మ్యాచ్ కోసం సీఎం రేవంత్ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న సీఎం రేవంత్ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే ఈ ఫోటోలను కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఇష్టపడే సీఎం రేవంత్ రెడ్డి, తన వర్క్ షెడ్యూల్‌లో రాత్రి సమయాల్లో కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆదివారం ) రాత్రి ఉప్పల్ స్టేడియంలో స్థానిక ఫుట్‌బాల్ ఆటగాళ్లతో కలిసి ముమ్మరంగా ప్రాక్టీస్ చేశారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 14 సంవత్సరాల తర్వాత ఇండియాను మళ్లీ సందర్శిస్తున్నాడు. %+ూూ% ఇండియా టూర్ 2025 పేరిట డిసెంబర్ 13 నుంచి 15 వరకు నాలుగు నగరాల్లో ఈ టూర్ జరగనుంది. ఫుట్‌బాల్, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్ మీటింగ్‌లతో కూడిన ఈ ఈవెంట్ బిజీగా సాగనుంది. మెస్సీ టూర్ డిసెంబర్ 13న కోల్‌కతాలో ప్రారంభమై, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో జరిగి ముగుస్తుంది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, కాన్సర్ట్‌లు, చారిటీ ఈవెంట్‌లు, మీట్-అండ్-గ్రీట్ సెషన్‌లతో కూడిన మల్టీ-సిటీ ఫెస్టివల్ వంటివి ఉంటాయి. టికెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. మెస్సీ డిసెంబర్ 12న కోల్‌కతాలో ల్యాండ్ అవుతాడు. 2011 తర్వాత మెస్సీ మొదటి ఇండియా సందర్శన. ఈ టూర్‌కు కారణం 2025 దుర్గా పూజల్లో కోల్‌కతాలో మెస్సీ స్టాచ్యూ ఏర్పాటు. ప్రమోటర్ సతద్రు దత్తా 8 నెలలు ప్రయత్నించి మెస్సీ, అతని తండ్రి జార్జ్‌తో సమావేశమై, ఫిబ్రవరి 2025లో ఫైనల్ ప్లాన్ ఆమోదించారు.

# గ్లోబల్ సమ్మిట్ కు ఏర్పాట్లు ..




**హైదరాబాద్ పెన్ పవర్:** డిసెంబరు 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించనుంది.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించే వారి స్థాయికి తగినట్లు తెలంగాణ మంత్రులు, ఉన్నతాధికారులు ఆహ్వానాలు అందించనున్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీని సైతం నియమించనున్నారు. ఈ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఎవరిని ఆహ్వానించారు, ఎవరు ఆహ్వానించారు.. వారి రాకను నిర్ధారించడంతో పాటు సదస్సుకు వచ్చే వారికి తగిన వసతులు కల్పించడంతో పాటు వారికి లైజనింగ్ చేసేందుకు ఉన్నతాధికారుల నియామకం అన్నింటిని ఆహ్వాన కమిటీ నిర్ధారించనుంది. ఈ ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను భవిష్యత్తు తరాల కోసం ఒక పాలసీ డాక్యుమెంట్ రూపంలో జాతికి అంకితం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ప్రపంచ దేశాల్లో ఉన్న దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి, మన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విజన్ డాక్యుమెంట్ ను 'తెలంగాణ రైజింగ్ 2047' గా పిలుస్తున్నారు. ఇందులో విజన్ మరియు స్ట్రాటజీ అనే రెండు కీలక అంశాలు ఉంటాయి. ఈ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మంది భాగస్వాములను చేస్తూ, నీతి అయోగ్ మరియు ఐఎస్బీ వంటి సంస్థల సహకారంతో దీనిని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషించి, భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రధానంగా 3 విభాగాలుగా విభజించారు. అందులో మొదటిది, అవుటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం. దీనిని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం కోర్ అర్బన్ రీజన్ ఎకానమీగా చూస్తున్నారు. ప్రస్తుతం మెట్రోపాలిటన్ నగరాలు ఎదుర్కొంటున్న కాలుష్య సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాంతాన్ని కాలుష్య రహిత సిటీగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. కోర్ అర్బన్ రీజన్ ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తూ, కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను ఈ ప్రాంతం నుంచి తరలిస్తున్నారు. ఈ కోర్ అర్బన్ రీజన్ లో మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి కీలక కార్యక్రమాలు చేపట్టబోతున్నారు.అవుటర్ రింగ్ అవతలి భాగంలో రీజినల్ రింగ్ రోడ్డు రాబోతున్నాయి. సుమారు 360 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజినల్ ఎకానమీగా పిలుస్తారు. ఈ రీజియన్ లో భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవేలు మరియు బుల్లెట్ ట్రైన్ వంటివి రాబోతున్నాయి. మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీని తీసుకువస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో మరిన్ని ఎయిర్ పోర్టులు రావాల్సిన అవసరం ఉందని చెబుతూ, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, మరియు రామగుండంలో ఎయిర్ పోర్టులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. హైవే, పోర్ట్, ఎయిర్ పోర్ట్ కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనేది లక్ష్యం.రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని మూడో రీజియన్‌గా చూస్తున్నారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను నిర్లక్ష్యం చేయకుండా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని తెలిపారు. తెలంగాణ భూములు విత్తనాలను ఉత్పత్తి చేయడానికి బాగా అనుకూలంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని క్యూర్, ప్యూర్ , రేర్ అనే మూడు అంశాల కోణంలో చూస్తున్నామని, ఈ మూడింటిని క్రోడీకరించి 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్' ఉండబోతుందని స్పష్టం చేశారు. తెలంగాణలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నారు. దేశానికి అవసరమైన దానికంటే ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, పోషక విలువలు ఉన్న (న్యూట్రిషన్) ఫుడ్ అందించలేకపోతున్నామని గుర్తించారు. అలాగే, అందరికి విద్య అందుబాటులో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్య మరియు సాంకేతిక విద్య అందుబాటులో లేదని తెలిపారు. అందుకే అంతర్జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పించి, తెలంగాణను నాలెడ్జ్ హబ్గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మా దార్శనికతనే మా భవిష్యత్తు ప్రణాళికలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కు అనేక మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ ప్రణాళికల కోసం ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వార్ రూం ఏర్పాటు చేశారు. చైనా, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ వంటి దేశాలను తమ రోల్ మోడల్ గా తీసుకుని, వాటినే ఆదర్శంగా తీసుకుని పోటీ పడతామని, ఆంధ్ర, తమిళనాడు లేదా మరే ఇతర రాష్ట్రం తమకు పోటీ కాదని అన్నారు. విదేశాల నుంచి నేరుగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు తెలిపారు.